TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 199 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, జూన్ 20, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## డిప్యూటీ సీఎం పవన్.. బాధ్యతలు స్వీకరణ

### ఇంద్రకీలాద్రీ దేవస్థాన పండితుల వేదాశీర్వచనం

అమరావతి, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) ):ఏపీ డిప్యూటీ సీఎంగా జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉదయం10 గంటల 47 నిమిషాలకు బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల తర్వాత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పవన్ కు ఇంద్రకీలాద్రి దేవస్థాన వేదపండితుల ఆశీర్వచనాలు అందించారు. బాధ్యతలు స్వీకరించగానే పలు ఫైళ్లపైన పవన్ సంతకాలు చేశారు. పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎంతో పాటుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. ఇందుకు సంబంధించిన అధికారిక పత్రాలపై ఆయన సంతకం చేశారు. దీంతో డిప్యూటీ సీఎంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా కూడా ఆయన బాధ్యతలు స్వీకరించినట్టయింది.జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విజయవాడ చేరుకున్న ఆయన క్యాంపు కార్యాలయంలోకి ఉప ముఖ్యమంత్రిగా తొలిసారి అడుగు పెట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. పలు శాఖల అధికారులతో పాటు పలువురు మంత్రి, పవన్ సోదరుడు నాగబాబు అభినందనలు తెలిపారు.



## కాశ్మీర్‌లో అంతర్జాతీయ యోగా డే

- దాల్ సరస్సు ఒడ్డున యోగా వేడుకలు
- 7వేలమందితో కలసి యోగాలో పాల్గొననున్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :):

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కాశ్మీర్‌లో జరుపుకోవాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. యోగాడేను ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జమ్మూకశ్మీర్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ యోగా చేయనుండగా.. ఆ కార్యక్రమంలో దాదాపు ఏడు వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా.. యోగా డే సందర్భంగా మోదీ కశ్మీర్ లోయకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కశ్మీర్ ప్రజలతో మోదీకి మంచి అనుబంధం ఉంది. అందుకే ఆయన ఇక్కడికి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. మోదీ రాక మాకెంతో గర్వకారణం. ఆ రోజు జరగబోయే కార్యక్రమంలో ఆయనతో పాటు 7 వేల మందికి పైగా పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం‘ అని మనోజ్ సిన్హా పేర్కొన్నారు. గత పదేళ్లలో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై యోగా ఎంతో గుర్తింపు పొందింది. ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల్లో 23.5 కోట్ల మందికి పైగా పాల్గొన్నారు. ఏటా యోగా చేసే వారి సంఖ్య పెరగడం హర్షణీయం. ఒత్తిడి లేని ప్రశాంతమైన జీవితం కోసం ప్రజలు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు‘ అని జమ్మూకశ్మీర్ ఎల్‌జీ వెల్లడించారు. కాగా.. జమ్మూకశ్మీర్‌లో ఇటీవల వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకు గురిస్తోంది. దీంతో ఈ నెల 29న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సిన్హా పేర్కొన్నారు.

## గంజాయి, డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం

- మాదక ద్రవ్యాల వినయోగం అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్
- అమ్మాయిలపై అఘాయిత్యాలను సహించేది లేదు
- మహిళా పోలీస్ స్టేషన్లుగా ఇక దిశ పోలీస స్టేషన్లు
- సోషల్ మీడియాలోవ్యక్తిత్వ హననం చేపసే పోస్టులపై చర్యలు
- బాధ్యతలు స్వీకరించిన హోంమంత్రి వంగలపూడి అనిత
- పుష్పగుచ్ఛాలు అందించి అబినందించిన డిజిపి తదితరులు

2



## విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా

- వివరాలు ఉంటే ఇవ్వొచ్చు కదా
- విచారణ కోరిందే జగదీశ్వర్ రెడ్డి
- కెసిఆర్ తీరుపై భట్టి ఆగ్రహం

7



## 24న ఎపి కేబినేట్ భేటీ

పలు అంశాలపై చర్చించే అవకాశం

21న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

7






## రాహుల్ గాంధీకి సిఎం రేవంత్ జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :):

ఇవాళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయనకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్స్‌లో రాహుల్ గాంధీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడటం అతని వ్యక్తిత్వమని పేర్కొన్నారు. వెనుకబడిన వారికి అండగా ఉండాలనేది ఆయన దృక్పథమన్నారు. త్యాగం, వారసత్వం, పోరాటం ఆయన తత్వమని రాహుల్ అన్నారు. ఆయన తెలివైనవాడని.. భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి రేవంత్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# గంజాయి, డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం

**మాదక ద్రవ్యాల వినయోగం అరికట్టేందుకు టాస్క్‌ఫోర్స్**

**అమ్మాయిలపై అఘాయిత్యాలను సహించేది లేదు**

**మహిళా పోలీస్ స్టేషన్లుగా ఇక దిశ పోలీస స్టేషన్లు**

**సోషల్ మీడియాలోవ్యక్తిత్వ హననం చేఏసే పోస్టులపై చర్యలు**

**బాధ్యతలు స్వీకరించిన హోంమంత్రి వంగలపూడి అనిత**

**పుష్పగుచ్చాలు అందించి అబినందించిన డిజిపి తదితరులు**





**అమరావతి,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం పై ఉక్కుపాదం మోపుతాం అని రాష్ట్ర హోమ్ ,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడి వినియోగంపై,అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపడతామని అనిత పేర్కొన్నారు. బుధవారం ఉదయం అమరావతి రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా వినియోగించడం జరుగుతున్నదని, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు ఒక టాస్కుఫోర్సును కూడా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలు శాంతి భద్రత విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అటువంటి సమస్యలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. దిశ చట్టం లేకుండా దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశారని, ఆ పోలీస్ స్టేషన్లను మహిళా పోలీస్ స్టేషన్లుగా మారుస్తామన్నారు. పోలీస్ శాఖ పరంగా కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు, చాలా పోలీస్ స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేకుండా ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యలు అన్నింటినీ రాబోయే రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. తమ పార్టీ నాయకులు, ప్రతినిధుల కోసం కాకుండా ప్రజల కోసం, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ అధికారులు ఎటువంటి రాజీ లేకుండా పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా విచ్చలవిడిగా విమర్శించేలా, వ్యక్తిత్వ హననానికి పాల్పడే విధంగా పోస్టులు పెట్టడాన్ని ఏమాత్రము సహించబోమని ఆమె హెచ్చించారు. ఒక సామాన్య మద్యతరగతి కుటుంబానికి చెందిన తనను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, కొణిదల పవన్ కళ్యాణ్ ,కూటమి నాయకులు అందరికీ పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో నమ్మకంతో తనపై ఉంచిన గురతర భాద్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అమరావతి సచివాలయం రెండో బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లో ఆమెకు కేటాయించిన ఛాంబరులో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎంతో ఘనంగా రాష్ట్ర మంత్రిగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా భాద్యతలు చేపట్టేందుకు రాష్ట్ర సచివాలయానికి విచ్చేసిన ఆమెకు వేదపండితులు పూర్ణకుంభంతోను, అధికారులు పుష్పగుచ్ఛాలతోను ఘనంగా స్వాగతం పలికారు. పండితుల వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా ఆ భగవంతునికి పూజలు జరిపిన తదుపరి తమ సీటులో ఆసీనులయ్యారు. డిజీపి హరీష్ కుమార్ గుప్తా, హోమ్ ప్రిన్సిఫల్ సెక్రటరీ జి.విజయకుమార్, ఇంటెలిజెన్సు అదనపు డిజీ కుమార విశ్వజిత్, రైల్వేస్ డిజీ త్రిపాఠి ఉజాల, అడిషనల్ డిజీ ఎస్.బాగ్చీ, ఎపిఎస్పీ అదనపు డిజీ అతుల్ సింగ్, డిఐజీ రాహుల్ దేవ్ శర్మ, పోలీస్ పెర్సనల్ ఐజీ పి.వెంకటరామి రెడ్డి, ఎస్.ఇ.బి. ఐజీ రవి ప్రకాష్, ఎస్పీఎఫ్ ఐజీ త్రివిక్రమ్ వర్మ, ఎపీఎస్పీ డిఐజీ రాజకుమారి తదితర పోలీస్ అదికారులతో పాటు పలువురు అనధికారులు మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు. సెక్రటేరియట్ రెండవ బ్లాక్‌లోని తన ఛాంబర్‌లో సంతకాలు చేసి బాధ్యతలు తీసుకున్నారు. బాధ్యతల స్వీకరణకు ముందు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా బాధ్యతలు స్వకీరించిన హోంమంత్రికి రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.




# 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన

- **గిరిజన ప్రాంత తెగలపై సికిల్ సెల్ ఎనీమియా ప్రభావం..**
- **గిరిజన జనాభాలో ప్రతి 86 మందిలో ఒకరికి సికిల్ సెల్ ఎనీమియా..**
- **గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు.. ఇప్పటికే మొదటి దశ పరీక్షలు పూర్తి**
- **వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు.. ఉచితంగా చికిత్స, మందులు**
- **సికిల్ సెల్ ఎనీమియా తీవ్రంగా మారకుండా నిరోధించడం ఉత్తమం..**
- **గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే**

**అమరావతి,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

సికిల్ సెల్ వ్యాధి రక్తహీనతను 2047 నాటికి నిర్మూలించడమే లక్ష్యంగా 2023లో కేంద్ర ప్రభుత్వం మిషన్‌ను ప్రకటించిందని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్ లో సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంతిలాల్ దండే మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దేశవ్యాప్తంగా సికిల్ సెల్ ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0-40 ఏళ్ళ మధ్య వయస్సు ఉన్న 7 కోట్ల మందికి అవగాహన కల్పించడం, నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించడమే సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ ప్రధాన ఉద్దేశమన్నారు. సికిల్ సెల్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచవ్యాప్తంగా జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ అవేర్‌నెస్ డేని పాటిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా గిరిజన తెగలలో సంభవించే సికెల్ సెల్ వ్యాధిని నిరోధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న వాళ్లకి ఈ వ్యాధి వస్తుందన్నారు. దీనిని నిరోధించేందుకు గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించామని, ఇప్పటికే మొదటి దశ పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. తల్లిదండ్రులలో ఎవరైనా ఈ లోపభూయిష్ట జన్యువును పొందినపుడు సదరు వ్యక్తి వ్యాధి యొక్క వాహకంగా మారవచ్చని వివరించారు. సికిల్ సెల్ ఎనీమియాను సకాలంలో నిర్ధారించడం వల్ల, చికిత్సను వెంటనే ప్రారంభించడానికి సహాయపడుతుందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి తీవ్రంగా మారకుండా నిరోధించడమే ఉత్తమమైన మార్గమని కాంతిలాల్ దండే స్పష్టం చేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ. జె. వెంకట మురళీ మాట్లాడుతూ.. సికిల్ సెల్ ఎనీమియా గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తోందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖల సమన్వయంతో పలు కార్యకమాలు చేపడుతున్నామన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి వ్యాప్తిని పరిశీలించినట్లయితే ప్రతి 86 మంది ట్రైబల్ జనాభాలో ఒకరికి ఈ వ్యాధి వ్యాపిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మిషన్ ను చేపట్టిందన్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా 7 కోట్ల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వారికి అవగాహన, వైద్యం, ఆర్థిక సహాయం చేసి వారందరూ మెరుగైన జీవితాన్ని పొందేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 0-40 వయస్సుగల గిరిజనులందరికీ అంటే సుమారు 20 లక్షల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2023-2024 సం.లో 5,39,443 మందికి అంటే నూటికి నూరుశాతం స్క్రీనింగ్ చేశారన్నారు. ఈ ఏడాది 10,78,126 మందికి స్క్రీనింగ్ టెస్టులు చేయాల్సి ఉండగా ఇప్పటికే 1,78,000 మందికి స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. అలాగే, వచ్చే సంవత్సరం 3,72,00 మందికి స్క్రీనింగ్ నిర్వహించాలని టా÷-గ్గ÷ట్ గా పెట్టుకున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,667 మందికి వ్యాధి నిర్ధారణ కాగా 18,668 మందిని వాహకాలుగా గుర్తించామన్నారు. మన రాష్ట్రంలో సికిలె సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ అయినవారికి రూ.10 వేల పెన్షన్ కూడా అందించడం జరుగుతోందన్నారు. ప్రతి ఏటా జూన్ 19న ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా డేగా పాటిస్తూ ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఇప్పటివరకు 600 బస్సులపై ప్రకటనలు, 725 పిల్లర్ బోర్డులు, 1500 చైతన్య రథాలు, 9000 డిజిటల్ బోర్డులు, 20 లక్షల పాంప్లెట్స్, 4 లక్షల పోస్టర్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. అనంతరం సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ పై రూపొందించిన పోస్టర్లు, పాంప్లెట్స్ ను గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ. కాంతిలాల్ దండే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, మంగళగిరి ఎయిమ్స్ వైద్యులు, మెడికల్, పారా మెడికల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమర్థులైన అధికారుల కోసం డిప్యూటి సిఎం ఆరా

**కృష్ణతేజను ఓఎస్డీగా తీసుకుంటారని సమాచారం**

**అమరావతి,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అధికారులతో సమీక్షించిన పవన్, ఇప్పుడు ఆయన తన టీమ్‌ను ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నారు. కేరళ క్యాడర్ తెలుగు ఐఏఎస్ అధికారి కృష్ణతేజను డిప్యూటేషన్‌పై ఏపీకి రప్పించి ఆయనను ఓఎస్డీగా నియమిం చుకునే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. కృష్ణతేజ ఇప్పటికే పవన్ ను కలిశారు. చంద్రబాబు కూడా కృష్ణతేజ అంశాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ పరంగా ఆయనను ఏపీకి డిప్యూటేషన్ పై తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఐఏఎస్ అధికారి కృష్ణతేజ పవన్ కల్యాణ్ వీరాభిమాని. గత వారం కృష్ణతేజను జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా పవన్ ప్రత్యేకంగా ప్రశంసించారు. కృష్ణతేజ ప్రస్తుతం కేరళలోని త్రిస్సూర్ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్నారు. బాలల హక్కుల రక్షణలో త్రిస్సూర్ జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. దీని వెనుక జిల్లా కలెక్టర్ కృష్ణతేజ కృషి ఎంతో ఉంది. త్వరలోనే ఆయన ఈ పురస్కారం అందుకోనున్నారు. కృష్ణతేజ ఎంతో సమర్థుడైన అధికారిగా గుర్తింపు పొందారు. కేరళలో వరదలు ప్రళయం సృష్టించిన సమయంలో ఆయన చూపించిన చొరవ జాతీయ స్థాయిలో ఆకట్టుకుంది. ఆ సమయంలో కృష్ణతేజ అలెప్పీ జిల్లా సబ్ కలెక్టర్ గా ఉన్నారు. ఆ తర్వాత కాలంలో ఆయనను కేరళ పర్యాటక శాఖ డైరెక్టర్ గా నియమించారు. అనంతరం త్రిస్సూర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కృష్ణతేజ కేరళ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తూ ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పవన్ భావిస్తున్నారు. కృష్ణతేజ విధి నిర్వహణలో చూపిన అంకిత భావాన్ని పవన్ ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ఆయన తన విధినిర్వహణలో ప్రజలకు మరింతగా సేవలు అందిస్తూ ఉద్యోగులకు, యువతకు స్ఫూర్తి నిస్తున్నాయని అంటున్నారు. డిప్యూటీ సీఎంగా తన బాధ్యతల విషయంలో కృష్ణతేజ అనుభవం ఉపయోగ పడుతుందని పవన్ కల్యాణ్ గట్టి నమ్మకంతో ఉన్నారు. పవన్ కల్యాణ్ చంద్రబాబును కలిసేందుకు వచ్చిన సమయంలో సచివాలయానికి వచ్చారు. అప్పుడే డిప్యూటేషన్ పై చర్చ జరిగినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే సీఎంవో కోసం ఇద్దరు, ముగ్గురు ఐఏఎస్ అధికారుల్ని డిప్యూటేషన్ పై తీసుకు వచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. వారితో పాటు కృష్ణతేజను కూడా పిలిపించే అవకాశం ఉంది.

# రాహుల్‌కు ప్రధాని యోగం ఉంది: మల్లు

**హైదరాబాద్,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

రాహుల్ ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రాహుల్ జన్మదినం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోతుందని తెలిపారు. చంద్రబాబు నితిష్ కు కోపం వస్తే ఎన్డీఏ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్ల రవి మాట్లాడారు. మిత్రపక్షాల దయాదాక్షిణ్యాలపై మోదీ ప్రభుత్వం ఉందని విమర్శించారు మల్లు రవి. ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేవని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరుగులేదని తెలిపారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని వెల్లడించారు.

# అమరావతికి మళ్లీ పునరుజ్జీవం

**రాజధాని ప్రాంతంలో నేడు చంద్రబాబు పర్యటన**

**తదుపరి కార్యాచరణపై ప్రకటన**

**అమరావతి,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

ఐదేళ్లపాటు పడావుపడిన అమరావతికి మళ్లీ పునర్వైభవం రానుంది. అమరావతికి అద్భుతమైన రాజధాని సిద్ధం కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం నాడు రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించనున్నారు. తొలి పర్యటనగా నవ్యాంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం.. రెండో పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో పర్యటించ నున్నారు. ఉండవల్లిలో నాటి వైసీపీ ప్రభుత్వం కూల్చిన ప్రజావేదిక నుంచి రాజధాని పర్యటనను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తన రెండో పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో పర్యటించి నిర్మాణాల స్థితిగతులను పరిశీలించనున్నారు. గురువారం తన నివాసం నుండి ఉదయం 11 గంటలకు పర్యటనకు బయలుదేరుతారు. ఉండవల్లిలో నాటి ప్రభుత్వం కూల్చిన ప్రజావేదిక నుంచి సీఎం పర్యటనను ప్రారంభించనున్నారు. అనంతరం ఉద్దండరాయునిపాలెంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శిస్తారు. అక్కడి నుండి సీడ్ యాక్సిస్ రోడ్, ఆలిండియా సర్వీసెస్ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాల ను, ఇతర నిర్మాణాలను పరిశీలించనున్నారు. ఐకానిక్ భవనాల నిర్మాణాల కోసం నాడు పనులు మొదలు పెట్టిన సైట్ లను కూడా సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించనున్నారు. పర్యటన అనంతరం చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడుతారు. ప్రధానంగా 2015 అక్టోబర్ 22న ఉద్దండరాయుని పాలెంలో రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని సందర్శించనున్నారు. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో రాజధాని నిర్మాణాలను నిలిపివేసి.. భవనాలను పడావుబెట్టారు. 70, 80 శాతం నిర్మాణం పూర్తిచేసుకున్న భవనాలను సైతం వైసీపీ ప్రభుత్వం వదిలేసింది. గతంలో ప్రతిపక్ష నేతగా రాజధాని పర్యటనకు వెళుతున్న చంద్రబాబును సైతం వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంది. ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు గురువారం నాడు రాజధాని ప్రాంతంలో పర్యటించి.. నిర్మాణాల స్థితిగతులను పరిశీలించ నున్నారు. అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకోనున్నారు.

# అనారోగ్యంతో శిరీష్ భరద్వాజ్ కన్నుమూత

**హైదరాబాద్,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

నటుడు చిరంజీవి చిన్నకూతురు శ్రీజను ప్రేమించి పెళ్లిచేసుకుని, విడాకులు కూడా ఇచ్చిన శిరీష్ భరద్వాజ్ కన్నుమూశాడు. అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. లంగ్స్ దెబ్బతినడంతో కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి చనిపోయినట్లు తెలుస్తుంది. శిరీష్ భరద్వాజ్ చిరంజీవి చిన్న కుమార్తె శ్రీజను ప్రేమ పెళ్లి చేసుకున్నారు. ఆ సమయంలో పెద్ద వివాదం జరిగింది. వీరి ప్రేమ పెళ్లికి గుర్తుకు వీరికి ఓ కుమార్తె ఉన్నది. కొన్నేళ్ల తర్వాత వీరిద్దరూ విడిపోయారు. విడాకులు తీసుకున్నారు. ఆ సమయంలో శిరీష్ భరద్వాజ్ పెద్ద సంచలనం అయ్యారు. చిరంజీవి చిన్న కుమార్తె శ్రీజకు విడాకులు ఇచ్చిన తర్వాత.. శిరీష్ భరద్వాజ్ మరో పెళ్లి చేసుకున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । జూన్ । 20 । 2024


# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**కర్నూలు రూరల్, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

బుధవారం కర్నూలు నగరంలోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న అమ్మ అనాధ ఆశ్రమం నందు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అనాధ ఆశ్రమంలోని పిల్లల సమక్షం కోసం కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు కె.బాబురావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళి కృష్ణ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోరుకుంటుందని తెలిపారు. అలాగే ఇక్కడ ఉండే పిల్లలందరూ బాగా చదివి మంచి స్థాయికి రావాలని కోరారు. తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు అనాధ ఆశ్రమంలో పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి అనంతరం పిల్లందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## న్యాయవాద వృత్తిలో రాణించాలి

**పత్తికొండ జడ్జి ఎంఎస్ భారతి**

**పత్తికొండ, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**



న్యాయవాద వృత్తిలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే మంచి గుర్తింపు ఉంటుందని పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎంఎస్ భారతి అన్నారు. బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ బార్ అసోసియేషన్ కార్యాలయం యందు అసోసియేషన్ అధ్యక్షులు బి.రంగస్వామి అధ్యక్షతన పత్తికొండ పట్టణానికి చెందిన బోయ.క్రాంతి నాయుడు సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి ఎంఎస్ భారతి హాజరై మాట్లాడారు.యువ న్యాయవాదులు ప్రతిరోజు కోర్టు హాజరై కోర్టు ప్రొసీడింగ్స్ విధిగా గమనించాలని, సీనియర్ న్యాయవాదుల వాదనలను, ప్రతివాదనలను పరిశీలిస్తూ వారి సూచనలు, సలహాలు తీసుకుని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవి కుమార్, ట్రెజరర్ రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు మైరాముడు, గోపాలరెడ్డి, సురేష్ కుమార్, చంద్రశేఖర్ నాయుడు, మల్లికార్జున, రమేష్, హుళ్తేన్న మరియు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



**బేతంచెర్ల, జూన్19 (పీపుల్స్ మోటివేషన్):-**

చత్రపతి శివాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశ పరిరక్షణకు, పురోగతికి పాటుపడాలని హిందూ సోదరులు నాగమోహన్ రెడ్డి,శ్రీనివాసులు, నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలో హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని కి పూలమాల వేశారు. 17 సంవత్సరాల వయసులోనే చత్రపతి శివాజీ మొగలాయిలపై దండెత్తి వెళ్లి రాయ గడు కోటను జయించి తల్లికి బహుమతిగా సమర్పించాడు. సుమారు 390 కోట లను జయించి తిరుగులేని మహారాజుగా నిలిచాడున్నారు.బాల్యం నుంచే తల్లి జిజియా బాయ్ ప్రేరణతో మహోన్నత వ్యక్తిగా చత్రపతి శివాజీ తయారయ్యా డన్నారు నేటి యువత చెడు వేసినాలకు బానిస కాకుండా ప్రతి చెడు వ్యసనాలకు బానిస కాకుండా పరాయి స్త్రీలను మాతృమూర్తులుగా చెల్లెళ్లుగా భావించి మన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో హిందూ సోదరులు రమణ,శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, మణికంఠ, అజయ్, నాగరాజు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**శ్రీరంగాపూర్/వనపర్తి, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీరంగాపూర్ జెడ్పిటిసి ఎం .రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా ఆటుపోట్లు ఎదురుక్కున్న కాంగ్రెస్ పార్టీకి బలమైన పోరాడే వృక్షం రాహుల్ గాంధీ అటు బీజేపీకి ఇటు మోదీకి పార్లమెంట్ లోపల, పార్లమెంట్ బయట ఆడుకున్న వ్యక్తి రాహుల్ గాంధీ విద్వేషపు మార్కెట్ లో ప్రేమ దుకాణం అంటూ జోడో యాత్ర మొదలు పెట్టీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి అట్టడుగున ఉన్న కాంగ్రెస్ పార్టీని ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్ గాంధీ పాత్ర ఎనలేనిది అని అన్నారు.జోడో యాత్ర 2.0మొదలు పెట్టి ఉత్తర భారతదేశం నుంచి మధ్య భారతదేశం వరకు సున్నా నుంచి యూపి,రాజస్థాన్,హర్యానా,పంజాబ్ లాంటి రాష్ట్రాలలో బీజేపీకి చుక్కలు చూపించిన వ్యక్తి రాహుల్ గాంధీ అనునిత్యం పేద ప్రజాల పక్షాన నిలచే నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి.రాములు యాదవ్ , టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, ఉపాధ్యక్షులు విష్ణు, అంబలాపూర్ ఎంపిటిసి ఎల్లస్వామి, ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, కంబలాపూర్ గ్రామ అధ్యక్షుడు స్వామి, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి, ఎస్టీ సెల్ రఘు, మండల ఎస్సీ సెల్ కోశాధికారి రంజిత్, మండల సెక్రెటరీ శివ నారాయణ, టౌన్ గ్రామ ఉపాధ్యక్షులు రామరాజు, ఎస్సీ సెల్ శీను, తిరుపతయ్య, రవి, %దీ%. ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్. చందు. రాముడు. సోషల్ మీడియా సోప్పరి రమేష్, లోకేష్, గాలన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలం సత్రం అనుబంధంగా కళ్యాణ మండపం నిర్మాణానికి ముందుకు రావాలి...

**కళ్యాణ మండపం స్థలానికి సెంటు 40 వేలతో ఇచ్చిన దాతల పేర్లను సత్రంలో ప్రచురిస్తాం...**

**- అన్నివర్గాల వారికి అందుబాటులో ఉండేలా కళ్యాణ మండపం? సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్**

**ఆళ్లగడ్డ, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**



ఆళ్లగడ్డ మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రం అనుబంధంగా కళ్యా ణ మండపం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని అధ్య క్షులు శెట్టి విజయకుమార్, ఉపా ధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ, ఇప్పటికే రూ.40 లక్షలతో ఎకరా స్థలాన్ని కొనుగోలు చేశామని అన్నారు. దాతల సహాయంతో రూ.30 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. ఎకరా పొలంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని, కళ్యాణ మండపం అభివృద్ధికి సెంటు 40 వేల చొప్పున ఇచ్చిన దాతల పేర్లను సత్రంలో ప్రచురిస్తామని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా కళ్యాణ మండపం నిర్మాణానికి పూనుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## ముగిసిన హజరత్ ఫక్కుమియా వలి స్వాముల ఉరుసు ఉత్సవాలు




**పత్తికొండ, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ పట్టణంలోని చక్రాల రోడ్డులో వెలిసిన హజరత్ ఫక్కుమియా వలి స్వాముల 374 వ ఉరుసు ఉత్సవాలు బుధవారం జియరత్ ఫాతిహాలతో ఘనంగా ముగిసాయని దర్గా నిర్వాహకులు తెలిపారు. బుధవారం స్వామివారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో జియరత్ ఫాతిహాలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులకు దర్గా ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.

## బార్ అసోసియేషన్ సభ్యునిగా జాయిన్ అయిన క్రాంతి నాయుడు

**పత్తికొండ, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**



స్థానిక పత్తికొండ కోర్టు సముదాయంలో ఉన్న బార్ అసోసియేషన్ భవనంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.రంగస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి హాజరై నూతనంగా బార్ అసోసియేషన్ సభ్యత్వం తీసుకుంటున్న యువ న్యాయవాది బోయ క్రాంతి నాయుడు కు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అన్యాయాల మీద న్యాయస్థానాలకు వస్తున్న బాధితులకు న్యాయం అందేవరకు కృషి చేయాలి అని, కోర్టు ప్రొసీడింగ్స్ విధిగా గమనించాలని, సీనియర్ న్యాయవాదుల వాదనలను, ప్రతివాదనలను పరిశీలిస్తూ వారి సూచనలు, సలహాల తీసుకొని మంచి న్యాయ వాదిగా పేరు తెచ్చుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవి కుమార్ ట్రెజరర్ రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు మైరాముడు, గోపాలరెడ్డి, సురేష్ కుమార్ మరియు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక


పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి - ఏఐఎస్ఎఫ్

**బేతంచర్ల, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

బేతంచర్ల పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్న ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బేతంచెర్ల పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు తుంగలో తొక్కి యాజమాన్యాలే స్వయంగా ఫీజులు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రక్తం పిలిచే జలగల్లాగా వేధించి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రంగురంగుల కరపత్రాలతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేసి మొదట ఒక ఫీజు చెప్పి పాఠశాలలో చేరిన తర్వాత ఒక ఫీజు వసలు చేస్తున్నారు పట్టణంలో రేకుల షెడ్లలో చిన్నచిన్న రూములలో పాఠశాలలు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ ఎలాంటి కనీస అర్హతలు లేని వారిని ఉపాధ్యాయులుగా నియమించుకొని విద్యా బోధన చేస్తున్నారని అన్నారు పట్టణంలోని పాఠశాలలకు ఆట స్థలాలు లేవని కనీస మౌలిక సదుపాయాలు



కరువాయాయని అన్నారు కరపత్రాలలో కంప్యూటర్ క్లాసులు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు అని ముద్రించి పాఠశాలల్లో కనీసం కంప్యూటర్లు కూడా లేవని అన్నారు వాటిని తనిఖీలు చేయడంలో మండల విద్యాధికారులు విఫలమయ్యారని విమర్శించారు మామూళ్ల మత్తులో మునిగి కార్యాలయాల్లో కుర్చీలకే పరిమితమయ్యారని ఆరోపించారు కావున ఇప్పటికైనా మండల విద్యాధికారులు నిద్ర వస్తా నుంచి మేల్కొని మండల వ్యాప్తంగా ప్రవేట్ విద్యాసంస్థలను విస్తృతంగా తనిఖీ నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై.క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రవేట్ విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ మండల నాయకులు గణేష్, మనోహర్, మధు కృష్ణ, రమేష్ ,మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# నీటిముంపు బాధితుల స్థానికతపై సమగ్ర ఇంటింటి సర్వే





**కొత్తపల్లి/నంద్యాల, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం నల్లమల అరణ్యంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న సిద్దేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ అధికారులు ఇంటింటికి వెళ్లి వారి స్థానికతపై సమగ్ర సర్వే చేపట్టారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్. కె. శ్రీనివాసులును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నీటిమునక బాధితులతో కలిసి వెళ్లి వారి కష్టాలు వినతి పత్రం ద్వారా తెలుపుకున్నారు. అలాగే మంగళవారం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బాధితులకు అండగా ఉండేందుకు సిద్దేశ్వరం వెళ్లేందుకు వెళ్లగా రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు సంగమేశ్వరం వద్ద ఆపి సిద్దేశ్వరం వెళ్ళవద్దని, శాంతి భద్రతల సమస్య తల్లేత్తే అవకాశం ఉందని బైరెడ్డిని ఆపారు. దీంతో బైరెడ్డి జిల్లా ప్రభుత్వం ఉన్నతాదికారుల దృష్టికి సంగమేశ్వరం నుంచే భాదితుల గోడు వివరించగా ప్రభుత్వ పరంగా బాధితులకు న్యాయం చేసేందుకు గ్రామాల్లో స్థానికంగా ఉన్న వారి వివరాలు సేకరించి వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతామని బైరెడ్డికి హామీ ఇవ్వడంతో సిద్దేశ్వరం వెళ్లకుండానే సప్తనదుల సంగమేశ్వరంలో శ్రీలలితా సమేత సంగమేశ్వర స్వామి వార్లకు బైరెడ్డి ప్రత్యేక పూజలు చేసి వేనుతిరిగారు. బైరెడ్డికి జిల్లా అధికారులు ఇచ్చిన హామీ మేరకు బుధవారం కర్నూలు ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ గీతా మహాలక్ష్మి, కర్నూలు కలెక్టరేట్ ఇరిగేషన్ ఏఈ విజయకుమార్ రెడ్డి తదితర అధికారుల బృందం సిద్దేశ్వరం, జనాలగూడెం, బలపాలతిప్ప గ్రామాల్లో పర్యటన చేస్తూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డులు అడిగి వారి స్థానికతను నిర్ధారణ చేసేందుకు సర్వే చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ గ్రామాల్లో ఇంటింటి సర్వే చేస్తున్నామని బృందం అధికారులు చెప్పారు.

# భీమా పేస్-టు ప్రాజెక్టు నుండి నీటి విడుదల





**శ్రీరంగాపూర్/ వనపర్తి, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రంగసముద్రానికి బీమా పేస్ -టు ప్రాజెక్ట్ 15 వ ప్యాకేజీ నుంచి రంగసముద్రానికి నేటి నుంచి నీళ్లు వస్తున్న సందర్భంగా మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాముడు అధ్వర్యంలో రంగసముద్రంలో పూలు వేసి టెంకాయ కొట్టి ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు శ్రీరంగాపూర్ జడ్పిటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ . ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు యాదవ్,కంబలపూర్ ఎంపీటీసీ. ఎల్లాస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొక్కలయ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి ,మండల బీసీ విభాగం అధ్యక్షులు రాజగౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివనారాయణ,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్,కంబలాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, లోకేష్,తదితరులు పాల్గొన్నారు.

# తాటిపాముల మాజీ సర్పంచ్ అనసూయమ్మ మృతి

**శ్రీరంగాపూర్ /వనపర్తి, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పలుస అనసూయమ్మ (85) తెల్లవారుజామున ఆకస్మికంగా మరణించారు. ఈమె కోడలు పలుస శైలజ 2సంవత్సరాలపాటు సర్పంచ్ గా విధులు నిర్వహించగా అనంతరం ప్రభుత్వ ఉద్యోగం రావడంతో అనంతరం జరిగిన... ఎన్నికల్లో పలుస అనసూయమ్మ ఎన్నికై 2003-06 సంవత్సరంలో సర్పంచ్ గా ఉత్తమ సేవలందించారు. అనసూయమ్మ కుమారుడు పలుస శంకర్ గౌడ్ ఇటీవలే యాపర్ల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా ప్రమోషన్ పొందారు. ఇటు సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.మాజీ సర్పంచ్ ఆకాల మరణం పట్ల గ్రామస్తులు, పలువురు సంతాపం తెలుపుతూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఎనీమియా నిర్మూలనే లక్ష్యం

**గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఆలమూరు వైద్యాధికారి**



**నంద్యాల/రుద్రవరం, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా చేసుకొని విధులు నిర్వహించడం జరుగుతుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిత్రేణిపల్లె సచివాలయ పరిధిలోని హరినగరం గ్రామంలో సికిల్ సెల్ ఎనీమియా పై గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా సికిల్ సెల్ ఎనీమియా కార్యక్రమాన్ని నిర్వహించి 331 మందికి పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి తెలిపారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఎలా వస్తుంది అలాగే వాటి లక్షణాల పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. రక్త కణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు కీళ్లనొప్పులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, గర్భధారణలో సమస్యలు, అవయవ నష్టం (వైపల్యం) కలగడం జరుగుతాయని ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. సికిల్ సెల్ ఎనీమియా భవిష్యత్తులో పుట్టబోయే బిడ్డకు సంక్రమించకుండా నివారించడానికి సికిల్ సెల్ ఎనీమియా పరిస్థితిని తెలుసుకోవడం చాలా ముఖ్యమైందని రాబోయే తరాలకు ఈ వ్యాధి వ్యాపించకుండా నిరోధించాల్సిన అవసరం ఉందని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మల్లేశ్వరి, ఎంపీహెచ్ఈఓ బాల నరసింహుడు, ఏఎన్ఎం సరళ, ఎమ్ ఎల్ హెచ్ పి సుస్మిత రాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణకుమార్ డిమాండ్**

**కర్నూలు, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**



దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలు లపై సమగ్ర విచారణ జరిపించాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్ కి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తున్నదని తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారన్నారు .ఈ విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీక్షా ఫలితాలపై , పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# గిరిజనుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

గిరిజనుల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని, ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని , అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ,త్వరలోనే ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. బుధవారం ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్, ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ బి.గితే లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం ఐటీడీఏ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని త్వరలోనే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పాలకమండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరు నెలలుగా పెండిగ్ లో ఉన్నా అభివృద్ధి పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని , వసతి గృహాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండాలని , కలుషిత ఆహారం తినడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అనే వార్తలు రాకూడదని ఐటీడీఏ పాఠశాలలో మెరుగైన మార్పులు రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల ఆరోగ్యం పట్ల వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని గుత్తి కోయా ప్రాంతాలలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వరదల సమయంలో గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆసుపత్రులకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆశ అంగన్వాడీల సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలలో వైద్య సదుపాయాలు కల్పించాలని గిరిజనులకు ఆరోగ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఇప్పపువ్వు చెట్ల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తద్వారా గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు అడవి పచ్చదనంగా మారుతుందని ఇప్పపువ్వు , గింజల సేకరణ ద్వారా గిరిజనులకు ఉపాధి లభ్యం అవుతుంది కాబట్టి వాటి పెంపకంపై అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మాదక ద్రవ్యాలు డ్రగ్స్ మత్తు



పదార్థాలు వంటి వాటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సరిహద్దు దగ్గరగా ఉన్న నేపథ్యంలో జిల్లాలోకి మాదకద్రవ్యాలు వచ్చే అవకాశం ఉన్నందున సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. స్థానిక గిరిజన యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మారుమూల ప్రాంతాలలో ఉండే గుత్తి కోయ గ్రామాలకు రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా స్టాక్ రూమ్స్ ఏర్పాటు చేసుకోవాలని , మహిళలు స్వయం ఉపాధి కుటీర పరిశ్రమలను నెలకొల్పే అంశంలో బ్యాంకు లింకేజీ రుణాలు పొందడంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని వరద ముంపు ప్రాంతాలలో ఫ్లెడ్ బ్యాంకులు ఏర్పాటు చేయాలని గిరిజన ప్రాంతాలలో నిరంతరం విద్యుత్ సేవలు అందే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజల నుంచి వచ్చిన సమస్యల దరఖాస్తులను నిర్లక్ష్యం వహించకుండా జవాబుదారితనంగా వాటి సాధ్యాలను వెంటనే వారికి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వసంతరావు, ఐటీడీఏ డిడి పోచాం, డి ఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ క్రాంతి కుమార్, ఓ రాజ్ కుమార్, జిసిసి జనరల్ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన , ఐటీడీఏ ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ తరగతులు ప్రారంభం

**ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి భాయ్**

**పిల్లలందరికీ ఆటపాటలతో నాణ్యమైన విద్యను అందించాలి**

**సిడిపిఓ లక్ష్మమ్మ,సూపర్వైజర్లు పాల్గొన్నారు**






**పెబ్బేరు, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో,అంగన్వాడీ టీచర్లకు పెబ్బేరు ప్రాజెక్టు పరిధిలోని, పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం పై శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి పాల్గొన్నారు. పెబ్బేరు ప్రాజెక్టు పరిధిలోని 178 అంగన్వాడీ టీచర్లను 35 మెంబర్స్ కి 1 బ్యాచ్ చేసి ఈ విధంగా 5 బ్యాచులు చేసి మూడు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో3-6 సంవత్సరాల పిల్లలందరికీ ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే మన లక్ష్యం చేసుకుని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ, సి, డి, పి, ఓ, లక్ష్మమ్మ, లక్ష్మి, బాలేశ్వరి, ఆసియా, షాహినా బేగం, లక్ష్మీనారాయణమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ కృష్ణవేణి, అసిస్టెంట్ అమీర్ ఖాన్, జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## దర్మం గెలిచింది.. కార్మిక ద్రోహులు ఓటమి పాలయ్యారు



**కేశోరాం కర్మాగారం కాంట్రాక్టు కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన ఆనందంలో కౌశిక హరి వెల్లడి**

**గోదావరిఖనిప్రతినిధి, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

దర్మం గెలిచిందని, కార్మిక ద్రోహులు ఓటమి పాలయ్యారని కౌశిక హరి ప్యానల్ కేశోరాం కర్మాగారం కాంట్రాక్టు కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన ఆనందంలో కౌశిక హరి అన్నారు. కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కాంట్రాక్టు కార్మికుల ఎన్నికల్లో కౌశిక హరి ప్యానల్ అభ్యర్థి మాదాసు శ్రీనివాస్ ఘనవిజయం సాధించిన సందర్భంగా కౌశిక హరి ప్యానల్ సభ్యులు మంగళవారం సాయంత్రం ఫ్యాక్టరీ ఆవరణంలో సంబురాలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కౌశిక హరి మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేశోరాం కర్మాగారంలో ఒక దోపిడీ ముఠా రాజ్యమేలుతుందని అన్నారు.నేటితో కాంట్రాక్టు కార్మికులకు విముక్తి కలిగిందని ,వారి అరాచకాలే నేడు మా ప్యానల్ విజయానికి దోహదం చేశాయన్నారు. కాంట్రాక్టు కార్మికులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటూ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో పోరాడుతామని ,గతంలో దోపిడీ ముఠాతో కార్మికులు పోగొట్టుకున్న హక్కులను సాధిస్తామని కౌశిక హరి తెలిపారు.అనంతరం కౌశిక హరి ప్యానల్ సంబురాలను జరుపుకొన్నారు.

## మందు కొడుతూ విధి నిర్వహణ

**మహబూబ్ నగర్, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలోని ఓ ఉద్యోగి ఏకంగా ఆఫీస్‌లోనే దుకానం పెట్టాడు. బిందాస్‌గా బీరు కొడుతూ కొలువు వెలగబెడుతున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సదరు ఉద్యోగి నిర్వాకం వెలుగు చూసింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు అతడిని సర్వీస్ నుంచి తొలగించి ఇంటికి పంపారు. ఈ షాకింగ్ ఘటన జిల్లాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. మహబూబాబాద్ ఆర్టీవోలో ఉద్యోగి నిర్వాకం.. బీరు తాగుతూ విధులుమహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన సురేష్ డేటాబేస్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. %జఖీూ% అప్లికేషన్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ మేనేజ్‌మెంట్ సర్వీస్ వంటి పనులు చేస్తుంటాడు. మంగళవారం ఆఫీస్‌కి వచ్చిన సురేష్ వర్కింగ్ టైంలో తన సీటులో కూర్చుని, టేబుల్‌పై బీరు పెట్టి.. తాగుతూ విధులు నిర్వర్తించాడు. మత్తులో తూలుతూ పనులు చేస్తున్న అతన్ని లైసెన్స్ కోసం వెళ్లిన ఓ వ్యక్తి చూసి, తన ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో అది కాస్తా వైరల్‌గా మా రింది. దీనిపై సమాచారం అందుకున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ సీరియస్‌గా పరిగణించారు. వెంటనే సురేశ్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అతని స్థానంలో మరో ఉద్యోగిని రిక్రూట్ చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన పెంచాలి

**జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్**

**బద్వేలు, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

ప్రభుత్వ శాఖలలో!ప్రజలకు అందించే రోజువారి సేవలను విస్తృతం చేయడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారంరాయచోటి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లతో.. గ్రామ వార్డు సచివాలయ సేవలు, ఈ-సర్వీసెస్ పెండింగ్ పేమెంట్స్, ఎన్ఆర్ఈజీఎస్, త్రాగునీరు మరియు జల్ జీవన్ మిషన్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రెవెన్యూ సర్వీసులు, భూ సేకరణ, సివిల్ సప్లై తదితర అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎలాంటి పెద్ద సంఘటనలు జరగకుండా అందరూ కష్టపడి పని చేసి సాధారణ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు. ఇందుకు అందరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాలలో ఇంకా ఎక్కడైనా టిఏడిఏ మరియు ఎన్నికలలో చేసిన పనులకు సంబంధించిన చెల్లింపులు పెండింగ్లో ఉంటే వాటన్నిటి బిల్లులు వెంటనే చెల్లించాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే మంజూరు చేసి ఉన్నామని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గారు ఐదు ఫైల్స్ పై ప్రాధాన్యతగా సంతకాలు చేశారని, అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారని వీటన్నిటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో గతంలో ఎక్కడైతే అన్నా క్యాంటీన్లు ఉన్నాయో వాటి పరిస్థితిపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని, వంద రోజుల లోపల పనులు చేపట్టాలని సూచించారు.పాఠశాలలు తెరిచారు. అవసరమైన వారికి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. అలాగే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ అంశంలో ఇప్పటివరకు ఎన్ని మ్యాపింగ్ చేశారు, ఇంకనూ చేయాల్సినవి ఎన్ని, పెండింగ్ ఉండడానికి గల కారణాలు తదితరాలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆధార్ సర్వీసులను పెంచాలన్నారు.జిల్లాలో అవసరమైన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను తప్పనిసరిగా కల్పించాలి. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే కె.వి పల్లి, పీలేరు, వాయల్పాడు, మదనపల్లి, నిమ్మనపల్లి, తంబళ్లపల్లి, గాలివీడు తదితర కొన్ని మండలాలలో ప్రగతి చాలా తక్కువగా ఉంది. అన్ని మండలాలలో ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సందర్శించి లేబర్ బడ్జెట్ జనరేషన్ ను మెరుగుపరచాలని సూచించారు. ఉపాధి హామీలో ఉద్యానవన పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి. దాదాపుగా 15, 20 రోజుల నుంచి వర్షం వస్తున్నందున... ఇది సరైన సమయం. హార్టికల్చర్ ప్లాంటేషన్స్ కొరకు మండల స్థాయిలో తీర్మానాలు చేసి పనులకు సంబంధించి మంజూరు ఉత్తర్వులు పొందాలన్నారు. జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా జల్జీవన్ మిషన్ కింద గుర్తించిన అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. మండల స్థాయిలో జల్ జీవన్ మిషన్ పనులకు సంబంధించిన డేటాను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు క్షేత్రస్థాయిలో పరిశీలించి జల్ జీవన్ మిషన్ ద్వారా చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలను విస్తృతం చేయాలన్నారు. స్పందన కార్యక్రమాన్ని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా మార్చినందున... ఆన్లైన్ పోర్టల్ లో ఇప్పటికే నమోదైన ప్రజల సమస్యల దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కార చర్యలను తీసుకోవాలి.రెవిన్యూ అంశాలకు సంబంధించి మ్యుటేషన్స్, వాటి కరెక్షన్స్, ట్రాన్సాక్షన్స్ అంశాలలో క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి పారదర్శకంగా ఏలాంటి ఫిర్యాదులు అభియోగాలు లేకుండా పరిష్కరించాలని తాసిల్దార్లు, ఆర్డీవోలకు సూచించారు.

## తెలంగాణలో శాంతి భద్రతలు మాయం

**హైదరాబాద్, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుసగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, హింసాయుత ఘటనలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. వారం రోజుల్లో నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలంలో అందరూ చూస్తుండగా సంజీవ్ అనే వ్యక్తిని కర్రలతో కొట్టి చంపారు. హైదరాబాద్ నడిబొడ్డున బాలాపూర్ లో అందరూ చూస్తుండగా సమీర్ అనే యువకుడిని దారుణంగా పొడిచి చంపారు. పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన మరచిపోక ముందే, మరో దారుణం చోటుచేసుకున్నదని గుర్తు చేశారు. రక్షించాల్సిన పోలీసే, తోటి మహిళా కానిస్టేబుల్ ను భక్షించే దుర్ఘటన నిన్న భూపాలపల్లి జిల్లాలో జరగడం అత్యంత హేయమైన చర్య అని హరీష్ రావు మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి కారకుడైన ఎస్సై పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. గత పదేళ్ళలో శాంతి భద్రతలకు చిరునామాగా మారిన తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో భద్రత ప్రశ్నార్థకమవటం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడాలని కోరుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో భవాని సేన్ గౌడ్ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్నాడు. ఎస్సై భవాని సేన్ గౌడ్ తన ఇంటి దగ్గరలో ఉండే ఓ మహిళా కానిస్టేబుల్‌కు ఫోన్ చేసి "ఇంట్లో జారి పడి కాలు విరిగింది లేవలేకపోతున్నాను.. వచ్చి సాయం చేయమని" ప్రాధేయపడ్డాడు. ఇంటికి వచ్చిన మహిళా కానిస్టేబుల్ ను సర్వీస్ రివాల్వర్ తో బెదిరించి అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు.

## 20.6లక్షల గృహాలు మంజూరైతే 6.8లక్షల నిర్మాణాలు

**రాష్ట్ర గృహనిర్మాణ,సమచార శాఖ మంత్రి కె.పార్థసారథి**

**అమరావతి,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

దారితప్పిన గృహనిర్మాణ వ్యవస్థను గాడిలోపెట్టి సకాలంలో ఇళ్ళు నిర్మించి ఇస్తామని మంత్రి పార్థసారథి అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియను వేగవంతం చేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ,సమచార శాఖ మంత్రి కె.పార్థసారథి తెలిపారు. గృహ నిర్మాణ పథకాల్లో అస్తవ్యస్థ విధానాలతో గత ప్రభుత్వం పేదలకు తీరని నష్టం కలిగించిందని అన్నారు.అంతేగాక 2019-2024 కాలంలో రాష్ట్రానికి 20 లక్షల 60 వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని మంత్రి పార్థసారిది అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం 2019-204 కాలంలో రాష్ట్రానికి 20లక్షల 60వేల గృహాలు మంజూరైతే కేవలం 6.8లక్షల ఇళ్ళను మాత్రమే పూర్తి చేయగలిగిందని 13.8 లక్షల ఇళ్ళను పూర్తి చేయలేదని వాటిలో సుమారు 5లక్షల ఇళ్ళ నిర్మాణం అసలు మొదలే కాలేదని

అన్నారు.పేదల గృహ నిర్మాణం విషయంలో అస్తవ్యస్థ విధానాలతో పేదలకు తీరని నష్టం కలిగించిందని చెప్పారు.2014-19 కాలంలో గృహం యూనిట్ విలువ 2లక్షల 50వేల రూ.లుగా ఉండగా దానిని గత ప్రభుత్వం లక్షా 80వేల రూ.లకు తగ్గించిందని గుర్తు చేశారు. ఎస్సి,ఎస్టిలకు యూనిట్ విలువ 2లక్షల రూ.లకు అదనంగా మరో లక్ష రూ.లు సహాయం కలిపి 3లక్షల రూ.లు వరకూ సాయం అందేదని కాని గత ప్రభుత్వం యూనిట్ విలువను తగ్గించడంతో లబ్దిదారులు చాలా వరకూ నష్ట పోవడమేగాక గృహ నిర్మాణ పథకాలు కుంటుపడ్డాయని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. దేశంలో గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణం విషయంలో 45 లక్షల గృహాలను నిర్మించి పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలవగా 37 లక్షల ఇళ్ళు నిర్మించి మధ్యప్రదేశ్ ద్వితీయ స్థానంలోను,33లక్షలతో బీహార్ తృతీయ స్థానంలోను,31 లక్షల ఇళ్ళు నిర్మించి ఉత్తరప్రదేశ్ నాల్గవ స్థానంలోను నిలిచిందని గృహ నిర్మాణ,సమాచారశాఖ మంత్రి కె.పార్థసారథి పేర్కొన్నారు. 2014-19లో చంద్రబాబు సియంగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సుమారు 4.43 గృహాలను నిర్మిస్తే వాటికి చెల్లించాల్సిన 933 కోట్ల రూ.ల బిల్లులను గత ప్రభుత్వం చెల్లించ లేదని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(అర్బన్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 18వేల 173 కోట్ల రూ.లను ఇస్తే వాటిలో 2వేల 913 కోట్ల రూ.లను గత రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుందని అంతేగాక రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన 1306 కోట్లను ఇవ్వలేదని మొత్తం కలిపి 4వేల 219 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయక పోవడంతో 7శాతం పెనాల్టీ కింద 28 కోట్ల రూ.లు కేంద్రానికి చెల్లించాల్సి వచ్చిందని చెప్పారు.అదే విధంగా పియం ఆవాస్ యోజన(గ్రామీణ్)కింద కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకూ 1018 కోట్ల రూ.లు ఇవ్వగా వాటిలో రూ.270 కోట్లను గత ప్రభుత్వం వాడేసుకోవంతో పాటు రాష్ట్ర వాటాగా చెల్లించాల్సిన రూ.269 కోట్లను ఇవ్వలేదని వెరసి 539 కోట్ల రూ.లను గృహ నిర్మాణ సంస్థకు జమ చేయాల్సి ఉందన్నారు.గత ఐదేళ్ళ కాలంలో గృహ నిర్మాణ పథకాలకు కేంద్రం నుండే అధిక నిధులు వచ్చాయని రాష్ట్ర ప్రభుత్వం నిధులు చాలా నామ మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాలకు అనువుగాని స్థలాలను అనగా స్మశాన వాటికలు, చెరువులు,కొండవాలు వంటి ప్రదేశాలను సేకరించి కోట్లాది రూ.లను దుర్వినియోగం చేయడం జరిగిందని 2013 భూసేకరణ చట్టం ప్రకారం సేకరణ చేశారా లేదా అనేది విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఆయిల్ పామ్, ఉద్యాన పంటల సూక్ష్మ సేద్యం కొరకు పెద్ద ఎత్తున రాయితీలు

**హైదరాబాద్, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**



రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు మరియు వివిధ ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కొరకు రాయితీలు ఇస్తూ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 2023-24 సం.కి గాను 59,261 ఎకరాలు కొత్తగా ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగింది. 2023-24 సం.కి గాను ఆయిల్ పామ్ సాగు పథకం (%చీవీజుూ-ూూ%) కింద, కేంద్ర ప్రభుత్వం రూ. 80.10 కోట్లను విడుదల చేయడం జరిగింది. దీనికి రూ. 53.40 కోట్ల రాష్ట్ర వాటా కలుపుకుని మొత్తం రూ. 133.50 కోట్లు విడుదల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తంలో 2023-24 సం.లో కేవలం రూ. 32.72 కోట్లు మాత్రమే విడుదల చేయగా, వివిధ కారణాల చేత రూ. 100.76 కోట్లు పెండింగ్ లో పెట్టడం జరిగింది. దీని వలన ఉద్యాన శాఖ, రైతులకు మరియు ఆయిల్ పామ్/ డ్రిప్ కంపెనీలకు, సకాలంలో బకాయిలు విడుదల చేయడం వీలుపడలేదు. చొరవతో, గౌ. ముఖ్యమంత్రి గారి దృష్టిలోకి ఆయిల్ పామ్ రైతుల మరియు కంపెనీల ఇబ్బందులను తీసుకురాగ, పెండింగ్ లో వున్న రూ. 100.76 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని 2-3 రోజులలో ఆయిల్ పామ్ తోటల నిర్వహణ మరియు అంతర పంటల సాగుకు సంబందించిన రాయితీలను, రైతుల ఖాతాలలో జమ చేయుటకు ఉద్యానశాఖ చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఇదే విధంగా, 2022-23 సం. నుండి విడుదల కావలసివున్న సూక్ష్మ సేద్యానికి సంబందించి, రూ. 55.36 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని అయిల్ పామ్ మరియు ఇతర పంటలలో డ్రిప్ పరికరాలను రైతు పంట పొలంలో అమర్చిన సూక్ష్మ సేద్య కంపనీలకు పెండింగ్ లో ఊన్న బకాయిలుగాను విడుదల చేయడం జరిగింది. బకాయిలు విడుదలైనందువలన 2024-25 సంవత్సరానికి గాను నిర్ధేశించిన లక్ష్యాన్ని చేరుకొనేవిధంగా రైతులను ఆయిల్ పామ్ చేపట్టుటకు ప్రొత్సహించవలసిందిగా ఉద్యాన అధికారులను మంత్రి ఆదేశించడం జరిగింది.

## 20 నుండి టి-సాట్లో విద్యార్థులకు డిజిటల్ లెసన్స్ ప్రసారం

**తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు**
**జూలై మొదటి వారంలో ప్రారంభం కానున్న రెగ్యులర్ పాఠాలు**
**సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

(ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీతెలంగాణ లోని పాఠశాల విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు టి-సాట్ సిద్ధమైంది. ఈ నెల 20వ తేదీ గురువారం నుండి డిజిటల్ పాఠాలు టి-సాట్ విద్య ఛానల్ లో ప్రసారం కానున్నాయి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:05 గంటల వరకు ప్రసారాలు కొనసాగనున్నాయి. టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రసారాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతో కూడిన విద్యను అందించాలనే ఆలోచనలో భాగంగా డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేస్తున్నట్లు సీఈవో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్రిడ్జి కోర్స్ లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆదివారం మినహాయించి తొమ్మిది రోజుల పాటు పాఠ్యాంశ ప్రసారాలుంటాయన్నారు. అరగంట నిడివిగల పాఠ్యాంశాలు ఉదయం పది గంటలకు మూడవ తరగతి విద్యార్థుల నుండి ప్రారంభమై పదవ తరగతి విద్యార్థుల వరకు డిజిటల్ పాఠాలు కొనసాగుతాయని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. డిజిటల్ లెసన్స్ మ్యాథ్స్, హిందీ, ఇంగ్లీష్, సైన్స్ తో పాటు మిగతా సబ్జెక్ట్ ల్లో రోజుకు మూడు గంటలు తొమ్మిది రోజులు పాటు 27 గంటలు ప్రసారమౌతాయన్నారు. మూడు భాషల్లో సిద్ధమైన లెసన్స్ తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలోని సైట్ (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ) తయారు చేసిన పాఠ్యాంశాల షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా పాఠశాలలకు చేరిందని గుర్తుచేశారు. ఆఫ్ లైన్ లో రెగ్యులర్ గా ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు అనుబంధంగా ఈ డిజిటల్ పాఠ్యాంశాల ప్రసారాలు కొనసాగనున్నాయని సీఈవో స్పష్టం చేశారు. జూన్ మొదటి వారంలో పాఠశాల విద్యాశాఖ అందించే రెగ్యులర్ షెడ్యూల్ పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను అందించనున్నామని, విద్యార్థులు-వారి తల్లిదండ్రులు డిజిటల్ పాఠ్యాంశాల ప్రాధాన్యతను గుర్తించాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

## యాదగిరి గుట్టలో గిరిప్రదక్షిణ



**నల్గొండ, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి భక్తులకు దేవస్థానం గుడ్ న్యూస్ చెప్పింది. అరుణాచలం, సింహాచలం తరహాలో గిరి ప్రదక్షిణ సేవను యాదగిరిగుట్ట దేవస్థానం అందుబాటులోకి తీసుకువచ్చింది. స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షణకు ఆలయ అధికారులు శ్రీకారం చుట్టారు. యాదగిరిగుట్ట కొండపై జ్వాలా నారసింహుడు, గండభేరుండ నారసింహుడు, యోగ నారసింహుడు, ఉగ్ర నరసింహుడు, లక్ష్మీ నరసింహుడు స్వయంభువులుగా వెలసిన పంచ నారసింహక్షేత్రంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఎన్నో ఏళ్లుగా స్థానిక భక్తులు మాత్రమే గిరిప్రదక్షిణ చేసుకొని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతోంది. అయితే 2016లో కోట్లాది రూపాయలతో ఆలయాన్ని పునఃర్నిర్మించారు. దీంతో గిరి ప్రదక్షణ చేసేందుకు భక్తులకు ఇబ్బందికరంగా మారింది. అరుణాచలంతోపాటు తెలుగు రాష్ట్రంలోని సింహాచలం, శ్రీకాళహస్తి, ఇంద్రకీలాద్రి క్షేత్రాల్లో మాత్రమే గిరిప్రదక్షిణలు కొనసాగుతున్నాయి. యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామివారికి ఇప్పటివరకు స్థానిక భక్తులే గిరి ప్రదక్షిణ చేస్తున్నారు. ఇక నుంచి అరుణాచలం, సింహాచలం తరహాలో భక్తులందరికీ గిరి ప్రదక్షిణ అవకాశాన్ని కల్పించాలని యాదగిరిగుట్ట అధికారులు సంకల్పించారు. స్వామి వారి ఆలయం చుట్టూ ఐదున్నర కిలోమీటర్ల మేరకు భక్తులకు ఇబ్బంది కలగకుండా వీధిని ఏర్పాటు చేశారు. పాంచ నర్సింహుడి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజు నేడు నాలుగు వేల మందితో గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. ఆలయ వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ.. తిరిగి వైకుంఠ ద్వారం వద్దకు చేరుకొని మెట్ల మార్గంలో ఆలయానికి వెళ్లి ఉచితంగా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ గిరి ప్రదక్షిణలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలయ ఈవో భాస్కరరావు, సిబ్బంది 5000 మంది భక్తులు పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా పాపాలు నశించి మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కూడా గిరిప్రదక్షణతో ఆలయానికి మరింత శోభ వచ్చింది.

# రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**
**సుభాష్ చౌరస్తా నుంచి కెనాల్ కాల్వ వరకు గతుకుల రోడ్డు**
**ఇబ్బందులు పడుతున్నవాహనదారులు, ప్రజలు**

**పెబ్బేరు, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణంలో, సుభాష్ చౌరస్తా నుండి పిజెపి కెనాల్ వరకు రోడ్డు విస్తరణ చేసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులు పూర్తిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, షకీల్, వినయ్ బుధవార మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీలో రోడ్ల విస్తరణ పనులతో పాదాచారులు, వాహన దారులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని పెద్దవాహనాలు రాకపోకలు ఎక్కువగా ఉండటం వలన రోడ్డుమీద పెద్ద గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలు కారణమవుతున్నాయని వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగలేక వర్షపు నీరు డ్రైనేజ్ నుంచి వచ్చి మురుగునీరు రోడ్లపై రావడంతో ద్విచక్ర వాహన దారులకు కింద పడడం అనేక ప్రమాదం జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా స్పందించి వర్షాకాలం వరకు టియుఎఫ్ ఐడిసి నిధుల ద్వారా మంజూరు చేసి రోడ్డు విస్తరణ డ్రైనేజీ పనులను వేగవంతం చేసి పట్టణాభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.




# ఏరువాక సంబరాల్లో పాల్గొన్న సీఐ శ్రీనివాసులు





**ప్రతి రైతుకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన సీఐ శ్రీనివాసులు**
**కుంకనూరు గ్రామంలో ఘనంగా ఏరువాక పున్నమి సంబరాలు**

**దేవనకొండ, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

ఘనంగా ఏరువాక పున్నమి సంబరాలు కుంకనూరు గ్రామంలో ఘనంగా జరుపుకున్న ఏరువాక పున్నమి సంబరాలు కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కుంకనూరు గ్రామంలో ప్రతి ఏటా జరుపుకునే ఏరువాక పున్నమి పండుగ ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు సీఐ శ్రీనివాసులు తెలియజేశారు సీఐ శ్రీనివాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎద్దుల పారాట ఉత్సవాన్ని సంబరాన్ని చూడటానికి గ్రామంలోని చిన్నలు పెద్దలు ఆడపడుచులు గ్రామ పెద్దలు అందరూ కలిసి సోదర భావంతో కుల మతాలకు అతీతంగా అన్నదమ్ములు వలే కలిసి ఈ పండుగ సంబరాలను జరుపుకునారు ఈ పండుగ సందర్భంగా రైతులు ఎద్దులను పూజిస్తారు అదేవిధంగా సాయంత్ర సమయానికి ఎద్దులకు రంగులు వేసి ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి ఈ పండగ సందర్భంగా ఎద్దుల పారాటను పరుగు పంద్యాలను నిర్వహిస్తారు ఈ పరుగు పందెంలో పది జతల ఎద్దులను పరుగు పంద్యానికి నిలబెట్టడం జరిగింది ఈ ఎద్దుల పరాట సంబరాలలో గెలిచిన ఎద్దులను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది కుంకనూరు గ్రామంలోని ప్రజలందరూ కలసి ఈ పండుగను సంతోషంగా జరుపుకున్నారు అని సీఐ శ్రీనివాసులు తెలిపారు ఎటువంటి విశేషాలకు మరియు కొట్లాటకు తావులేకుండగా అందరూ సంతోషంగా ఈ పండుగను జరుపుకున్నారు ప్రతి రైతు ఈ పండుగ రోజు సందర్భంగా ఎద్దులను పూజిస్తారు ఈ ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రతి రైతుకు పంటలు మంచిగా పండి సుఖసంతోషాలతో కలకాలం జీవించాలని శ్రీ శ్రీనివాసులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు మరియు చిన్నలు పెద్దలు ఆడపడుచులు ఈ ఎద్దుల పారాట సంబరాల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు.

# కుంకనూరు గ్రామంలో ఘనంగా ఏరువాక పున్నమి సంబరాలు





**ఏరువాక సంబరాల్లో గెలిచిన కురువ బైలుపల వెంకటేష్ ఎద్దులు**

**దేవనకొండ, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

ఘనంగా ఏరువాక పున్నమి సంబరాలు కుంకనూరు గ్రామంలో ఘనంగా జరుపుకున్న ఏరువాక పున్నమి సంబరాలు కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కుంకనూరు గ్రామంలో ప్రతి ఏటా జరుపుకునే ఏరువాక పున్నమి పండుగ ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామంలోని పిల్లలు పెద్దలు ఆడపడుచులు గ్రామ పెద్దలు అందరూ కలిసి సోదర భావంతో కుల మతాలకు అతీతంగా అన్నదమ్ములు వలే కలిసి ఈ పండుగ సంబరాలను జరుపుకుంటారు ఈ పండుగ సందర్భంగా రైతులు ఎద్దులను పూజిస్తారు అదేవిధంగా సాయంత్ర సమయానికి ఎద్దులకు రంగులు వేసి ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి ఈ పండగ సందర్భంగా ఎద్దులకు పరుగు పంద్యాలను నిర్వహిస్తారు. ఈ పరుగు పందెంలో పది జతల ఎద్దులను పరుగు పంద్యానికి నిలబెట్టడం జరిగింది. ఈ ఎద్దుల పారాట సంబరాల్లో బైలుప్పల కురువ వెంకటేశ్వర్లు ఎద్దుల పరుగు పంద్యంలో ఎద్దుల పారాట సంబరాలలో గెలుపొందాయి. ఈ ఎద్దుల పరాట సంబరాలలో గెలిచిన ఎద్దులను మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది ఈ పండుగ సందర్భంగా ఎద్దులు ఊరేగింపు తర్వాత ప్రత్యేక మామిడి ఆకులతో తోరణాలు ఊర్యకిలి కట్టడం జరుగుతుంది ఎద్దుల పారాట అయిపోయిన తర్వాత కట్టిన తోరణం కోసం చిన్నలు పెద్దలు గ్రామ ప్రజలు ఈ తోరణం కోసం తీసుకోవడానికి ప్రయత్నించడం జరుగుతుంది ఈ తోరణం దొరికిన ప్రజలకు కుటుంబ సభ్యులకు ఈ తోరణాన్ని ఇంట్లో ఉంచుకుంటే అంతా మంచి జరుగుతుందని పాడిపంటలు మంచిగా పండుతాయని రైతు యొక్క నమ్మకం ఈ పరుగు పందాన్ని చూడడానికి ఎద్దుల పారాట ను చూడటానికి మారుమూల పల్లెలుండి గ్రామా గ్రామాల నుండి చిన్నలు పెద్దలు చూడటానికి వస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు, పిల్లలుఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । జూన్ । 20 । 2024



# విచారణ కమిషన్‌నే ధిక్కరిస్తారా

**విచారాలు ఉంటే ఇవ్వొచ్చు కదా**
**విచారణ కోరిందే జగదీశ్వర్ రెడ్డి**
**కెసిఆర్ తీరుపై భట్టి ఆగ్రహం**

హైదరాబాద్, జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :

జ్యుడీషియల్ విచారణను మాజీ సీఎం కేసీఆర్ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అధికారిని దిగిపో అనాల్సిన పనేముంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. కేసీఆర్ ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమిక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు.తెలంగాణ లో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వ్యక్తులను ఉక్కుపాదంతో అనిచివేస్తామన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ÷ఖజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్లో పెట్టదన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలి అభి అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు.

# బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి






- వ్యవసాయాభివృద్ధికి ఎప్పుడూ అండగా నిలవాలి
- నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాల్లో ముందుండాలి
- బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించిన డిప్యూటి సిఎం భట్టి
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఆగ్రహం

హైదరాబాద్,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :

దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలని అన్నారు.అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్ గాంధీ విధానం అన్నారు. పెట్టుబడి దారులకు పంచడం బీజేపీ విధానమని కీలక వ్యాఖ్యలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు సంపదలో వాటా.. అధికారం లో వాటా ఉండాలి అనేది కాంగ్రెస్ విధానమని తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు టెక్నీకల్ నాలెడ్జి ఉన్న వాళ్ళు కట్టాలన్నారు. వాళ్ళు కాదు నేనే కడతా అని కేసీఆర్ కడితే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. పనిలేని వాళ్ళు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడతారి మండిపడ్డారు. పని లేక గాడిద పళ్ళు తోమారు అనే వాళ్ళు.. ఇప్పుడు అదే మాటలు మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గురించి నిపుణులు సలహాలు మేరకు పనులు చేస్తామన్నారు. మేము చేసిన అప్పులో.. అప్పుల కోసం కట్టినవే ఎక్కువ అన్నారు. 36 వేల కోట్లు అప్పులకు కట్టిన్నామని తెలిపారు. బడ్జెట్ లో పొందుపరిచిన మేరకు అప్పులు తెస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు అనేది చూస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా బడ్జె పెడతామన్నారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమిక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. దిగిపో అనాల్సిన పనేముంది అని మండిపడ్డారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తమ మొదటి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క వివరించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. గత పదేళ్ళ పాలనను హరీష్ రావు మర్చిపోయారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంఘటనలు చూస్తే కడుపు తరుక్కుపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్గడే వ్యక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇదిలావుంటే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.

# విద్యార్థులకు డిజిటల్ లెసన్స్ ప్రసారం

**జూన్ 20 నుండి 30వ తేదీ వరకు విద్య ఛానల్‌లో ప్రసారాలు**
**తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో బ్రిడ్జ్ కోర్స్ పాఠ్యాంశాలు**
**జూలై మొదటి వారంలో రెగ్యులర్ పాఠాలు**
**టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి**

హైదరాబాద్,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :

తెలంగాణ లోని పాఠశాల విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేసేందుకు టి-సాట్ సిద్ధమైంది. ఈ నెల 20వ తేదీ గురువారం నుండి డిజిటల్ పాఠాలు టి-సాట్ విద్య ఛానల్ లో ప్రసారం కానున్నాయి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:05 గంటల వరకు ప్రసారాలు కొనసాగనున్నాయి. టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రసారాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆధునిక సాంకేతికతో కూడిన విద్యను అందించాలనే ఆలోచనలో భాగంగా డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేస్తున్నట్లు సీఈవో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్రిడ్జి కోర్స్ లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆదివారం మినహాయించి తొమ్మిది రోజుల పాటు పాఠ్యాంశ ప్రసారాలుంటాయన్నారు. అరగంట నిడివిగల పాఠ్యాంశాలు ఉదయం పది గంటలకు మూడవ తరగతి విద్యార్థుల నుండి ప్రారంభమై పదవ తరగతి విద్యార్థుల వరకు డిజిటల్ పాఠాలు కొనసాగుతాయని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. డిజిటల్ లెసన్స్ మ్యాథ్స్, హిందీ, ఇంగ్లీష్, సైన్స్ తో పాటు మిగతా సబ్జెక్ట్ ల్లో రోజుకు మూడు గంటలు తొమ్మిది రోజులు పాటు 27 గంటలు ప్రసారమౌతాయన్నారు. మూడు భాషల్లో సిద్ధమైన లెసన్స్ తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలోని సైట్ (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ) తయారు చేసిన పాఠ్యాంశాల షెడ్యూల్ ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా పాఠశాలలకు చేరిందని గుర్తుచేశారు. ఆఫ్ లైన్ లో రెగ్యులర్ గా ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు అనుబంధంగా ఈ డిజిటల్ పాఠ్యాంశాల ప్రసారాలు కొనసాగనున్నాయని సీఈవో స్పష్టం చేశారు. జూన్ మొదటి వారంలో పాఠశాల విద్యాశాఖ అందించే రెగ్యులర్ షెడ్యూల్ పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను అందించనున్నామని, విద్యార్థులు-వారి తల్లిదండ్రులు డిజిటల్ పాఠ్యాంశాల ప్రాధాన్యతను గుర్తించాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# పోలీసులకు ఉచిత ఆరోగ్య శిబిరం

ఆదిలాబాద్,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :

ప్రతిరోజు విధుల్లో తీరిక లేకుండా ఉండే పోలీసులు, వారి కుటుంబ సభ్యుల కోసం పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ శిబిరాన్ని డీఎస్పీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నిర్విరామంగా విధులు నిర్వహించిన పోలీసుల కోసం ఈ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కేర్ ఆసుపత్రి వైద్యులు అందించే అన్ని రకాల వైద్య సేవలను పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాలని పోలీసులకు సూచించారు. పని ఒత్తిడి నుంచి బయటపడేందుకు ఉన్న అవకాశాలను సద్వినయోగం చేసుకోవాలన్నారు.

# నీట్ ప్రశ్నాపత్రం లీక్‌తో దేశం పరువు పోయింది

**కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఆర్. కృష్ణయ్య**

హైదరాబాద్,జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :

నీట్ ప్రశ్నాపత్రం లీకేజీతో దేశం పరువుపోయిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-యూజీ వివాదంపై ఆయన స్పందించారు. కేంద్రలోని బీజేపీ పాలనలో వ్యవస్థలు అన్ని కుప్పకూలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో లోటుపాట్లు, అవకవతకలను దాచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. నీట్ పరీక్షలో అవకతవకలపై ప్రధాని మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో ముడిపడి ఉన్న అంశంపై ప్రధాని మాట్లాడకపోవడం సిగ్గు చేటన్నారు. నీట్ పేపర్ లీకేజీపై సూప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# 24న ఎపి కేబినేట్ భేటీ

**పలు అంశాలపై చర్చించే అవకాశం**
**21న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం**

అమరావతి,జూన్19(జూన్ 19 (పీపుల్స్ మోటివేషన్) :) :

ఏపీలో కొత్త ప్రభుత్వ కొలువుదీరిన తర్వాత తొలి కేబినెట్ భేటీకిముహూర్తం ఖరారైంది. ఈ నెల 24న సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మంత్రివర్గం భేటీ కానుంది. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు పంపాలని అన్ని ప్రభుత్వ శాఖలకు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 21న సాయంత్రం 4 గంటల్లోపు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో సీఎం సంతకాలు చేసిన డీఎస్సీ పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల ఏర్పాటు వంటి నిర్ణయాలను ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, నూతన మంత్రులు ఒక్కొక్కరుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. సచివాలయాల్లో తమకు కేటాయించిన బ్లాకుల్లో బాధ్యతలు స్వీకరిస్తున్నారు. బుధవారం డిప్యూటీ సీఎం, మంత్రిగా జనసేనాని పవన్ కల్యాణ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేక పూజల అనంతరం బాధ్యతలు చేపట్టగా.. వారికి నేతలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అలాగే, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా పయ్యావుల కేశవ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తొలి సంతకం చేశారు. అనంతరం దీనిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అటు, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుల ప్రమాణస్వీకారం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ నెల 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 21, 22 తేదీల్లో సమావేశాలు జరగనున్నాయి. ఈ క్రమంలో ప్రొటెం స్పీకర్‌గా టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరిస్తారు. ఈ మేరకు ఆయనకు ఏపీ శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ఫోన్ చేసి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాలని కోరారు. ప్రొటెం స్పీకర్‌గా గురువారం ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఈ నెల 21న ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. కాగా, స్పీకర్ పదవికి టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరు ఖరారైనట్లు సమాచారం.

గురువారం ၊ జూన్ ၊ 20 ၊ 2024

08 సినిమా న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation




# కల్కి విడుదలకు ముందే సర్‌ప్రైజ్‌లు

**అలనాటి నటి శోభన లుక్ విడుదల**

'కల్కి' విడుదలకు ముందు సర్‌ప్రైజ్‌లు ఉంటాయని దర్శకుడు నాగ్‌అశ్విన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో ఒక్కో సర్‌ప్రైజ్‌ను రివీల్ చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. తాజాగా ఇందులో అలనాటి నటి శోభన ఉన్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. ప్రభాస్ హీరోగా నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌లో ఇప్పటికే వివిధ భాషలకు చెందిన పలువురు అగ్ర నటీనటులు భాగమయ్యారు. ఇప్పుడు అలనాటి నటి శోభన కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఉన్నారంటూ ఆమె లుక్‌ను విడుదల చేశారు. 'ఆమె పూర్వీకులు కూడా ఆమెలానే వేచి ఉన్నారు' అనే క్యాప్షన్‌ను జోడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'కల్కి'లోని అతిథి పాత్రల గురించి చెప్పాలని నాగ్ అశ్విన్‌ను అడగ్గా 'వేచి ఉండండి' అని ఆయన నవ్వుతూ బదులిచ్చారు. ఇప్పుడు విడుదలకు మరో 8 రోజులే ఉండడంతో ప్రమోషన్‌లో భాగంగా ఒక్కో పాత్రను రివీల్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకప్పుడు అగ్ర హీరోల సరసన నటించి మెప్పించిన శోభన తెలుగులో చివరిసారి 2006లో వచ్చిన 'గేమ్'లో కనిపించారు. మళ్లీ 18 ఏళ్ల తర్వాత 'కల్కి 2898 ఏడీ' తో టాలీవుడ్‌కు రీ ఎంట్రీ ఇవ్వనుండడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ భైరవగా, అమితాబ్ బచ్చన్ అశ్వత్థామగా నటించారు. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. దిశా పటానీ రోక్సీ పాత్రతో అలరించనున్నారు.



## బుచ్చిబాబు దర్శకత్వంలో

# రామ్‌చరణ్

**స్టోరీ బాగుందని కితాబిచ్చిన విజయ్ సేతుపతి**

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. 'ఆర్‌సి16'గా ఇది ప్రచారంలో ఉంది. అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించి చాలా రోజులైంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రంపై దర్శకుడు తాజాగా ఓ అప్‌డేట్ ఇచ్చారు. హీరో విజయ్ సేతుపతి నటించిన 'మహారాజ' హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న నేపథ్యంలో దర్శకుడు బుచ్చిబాబు ఆ చిత్రబృందాన్ని ఇంటర్వ్యూ చేశారు. ఈసందర్భంగా 'ఆర్‌సి16' గురించి విజయ్ మాట్లాడుతూ సినిమా స్టోరీ ఎంతో బాగుందని బుచ్చిబాబును ప్రశంసించారు. 'నాకు ఈ స్టోరీ మొత్తం తెలుసు.



విడుదలకు ముందే చెబుతున్నాను ఇది సూపర్ హిట్ అవుతుంది. కథను అద్భుతంగా రాశారు' అని అన్నారు. అలాగే దీని షూటింగ్ ఆగస్టులో ప్రారంభించనున్నట్లు బుచ్చిబాబు తెలిపారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. షూటింగ్ ప్రారంభించే రోజు దీని గురించి ప్రకటన చేస్తారని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించనున్నారు. స్పోర్ట్స్ డ్రామాగా.. గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమా సిద్ధం కానున్నట్లు సమాచారం. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. 'గేమ్ ఛేంజర్' పూర్తైన తర్వాత రామ్‌చరణ్ ఈ సినిమాను మొదలుపెట్టనున్నారు.

# కాశ్మీర్‌లో మిస్టర్ బచ్చన్

దర్శకుడు హరీష్ శంకర్ తన మిత్రుడు రవితేజ కాంబినేషన్ లో 'మిస్టర్ బచ్చన్' సినిమా వస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పుడు చివరి దశకు చేరుకున్నట్టుగా కనపడుతోంది. కేవలం పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి వున్న ఈ సినిమా, ఆ పాటల కోసం సినిమా యూనిట్ కాశ్మీర్ చేరుకున్నారు. అక్కడ అందమైన ప్రదేశాలలో హరీష్ శంకర్ పాటల చిత్రీకరణ చేయనున్నారు. తన సామాజిక మాధ్యమం అయిన 'ఎక్స్' లో హరీష్ శంకర్ ఈ చిత్రంపై కొన్ని పోస్టులు పెట్టారు. అందులో కాశ్మీర్ లో ఉన్నట్టు చూపించిన కొన్ని ప్రదేశాల బోర్డులను 'ఎక్స్' లో పోస్టు చేస్తూ చాలా ఉత్సాహంగా వున్నట్టుగా చెప్పారు. అలాగే తాను చిత్రీకరణ చెయ్యబోయే పాటలోని కొన్ని చరణాలను కూడా హరీష్ శంకర్ పోస్టు చేశారు. సాహితి గారు రాసిన ఈ పాటని చిత్రీకరణ చెయ్యడానికి ఎంతో ఉత్తేజంగా వుంది అని చెప్పారు హరీష్ శంకర్. ఇంతకు ముందు సాహితి గారు తన సినిమాలకి రాసిన పాటలని కూడా గుర్తు చేశారు. 'గబ్బర్ సింగ్' సినిమాలో రాసిన కెవ్వు కేక.. పాట, అలాగే 'దువ్వాడ జగన్నాథం' సినిమాకి రాసిన అస్మైక యోగ... పాట అప్పట్లో పెద్ద విజయం సాధించిన విషయం తెలిసిందే. 'మిస్టర్ బచ్చన్' సినిమా నుండి షో రీల్ అని ఒక ప్రచార వీడియోని విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఒక్క మాట కూడా వినపడకుండా, కేవలం నేపథ్య సంగీతంతో వుండే ఆ వీడియోకి మంచి ప్రశంశలు వచ్చిన సంగతి తెలిసిందే. పరిశ్రమలో చాలామంది దర్శకులు, మిగతా వాళ్ళు ఆ షో రీల్ గురించి చాలా బాగా మాట్లాడటమే కాకుండా, హరీష్ ని ప్రశంశించారు కూడా. రవితేజ పక్కన భాగ్యశ్రీ బోర్సే అనే అమ్మాయిని తెలుగు తెరకి పరిచయం చేస్తున్నారు హరీష్ శంకర్. అజయ్ దేవగన్ నటించిన 'రైడ్' అనే సినిమాని హరీష్ శంకర్ 'మిస్టర్ బచ్చన్' గా తెరకెక్కిస్తున్నారు. హిందీలో సౌరభ్ శుక్ల చేసిన పాత్రని, తెలుగులో జగపతి బాబు చేస్తున్నారు, ప్రధాన విలన్ గా నటిస్తున్నారు.



# పూర్తి భిన్నమైన పాత్రలో నింద మూవీ

**నటుడు వరుణం సందేశ్ వెల్లడి**

నా వ్యక్తిత్వానికి పూర్తి భిన్నమైన పాత్రతో రూపొందిన చిత్రమే 'నింద' అన్నారు కథానాయకుడు వరుణ్ సందేశ్. 'హ్యాపీడేస్'తో ప్రయాణం మొదలుపెట్టిన ఈయన... ప్రేమకథలతోనే ఎక్కువగా సందడి చేశారు. ఇప్పుడు కొత్త దారుల్లో ప్రయాణం చేస్తున్నారు. అందులో భాగంగా చేసిన సినిమానే 'నింద'. రాజేశ్ జగన్నాథం దర్శకనిర్మాణంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకొస్తోంది. తనతో ఇలాంటి కథలే తీయాలని ముందే ఓ నిర్ణయానికొచ్చేవారు దర్శకనిర్మాతలు. అందుకు తగ్గట్టే ప్రేక్షకులు కూడా అమ్మాయిల వెంట తిరిగే ఓ లవర్‌బాయ్‌గానే ఊహించుకుని నా సినిమాకి వచ్చేవారు. ఎప్పుడూ అదే రకమైన పాత్రలు, కథల్లో నటిస్తూ నాకే అసంతృప్తిగా అనిపించేది. కొన్ని కథలేమో చెప్పినప్పుడు ఒకలాగా, తీరా తెరపైకి వచ్చినప్పుడు మరోలా అనిపించేవి. ఓ సినిమా చేస్తున్నప్పుడే 'అసలు నేనేం చేస్తున్నాను?' అని ప్రశ్నించుకుని, ఆ తర్వాత అమెరికా వెళ్లి ఏడాదిన్నర విరామం తీసుకుని తిరిగి వచ్చా. ఆ సమయంలోనే రాజేశ్ జగన్నాథం 'నింద' కథని చెప్పారు. నా గత సినిమాల ఛాయలు ఏమాత్రం కనిపించని ఈ కథ విన్న వెంటనే తెలియని ఉత్సాహం కలిగింది. స్వతహాగా నేను ఇష్టపడే కథలు ఈ తరహావే. కానీ ఎవ్వరూ చెప్పేవారు కాదు. ఇన్నాళ్లకు నాకు నచ్చిన ఓ కథ దొరికిందనే అనుభూతి కలిగిందని అన్నారు. సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో కూడిన కథే ఇది. ఈ తరహా కథలతో ఇదివరకూ సినిమాలు వచ్చాయి. కానీ ఇందులో స్క్రీన్‌ప్లేనే చాలా కొత్తగా ఉంటుంది. అదే నాకు బాగా నచ్చింది. దర్శకుడు స్క్రిప్ట్‌లో చివరి పది పేజీల్ని తీసేసి, ప్రతి నటుడికీ ముందే ఇచ్చి చదివించారు. ప్రతి ఒక్కరూ చివర్లో ఏం జరుగుతుంది, ఇందులో నిందితుడు ఎవరనే ఓ ఉత్కంఠతో సెట్స్‌కి వచ్చారు. క్లైమాక్స్‌ని ఎవ్వరికీ చెప్పకుండా దర్శకుడు ఈ సినిమాని చిత్రీకరించారు. ఆ నిర్ణయం ప్రతి ఒక్కరూ సహజంగా నటించడానికి దోహదం చేసింది. శారీరకంగా కంటే, మానసికంగా ఈ పాత్ర కోసం కసరత్తులు చేసి నటించా. కళ్లతోనే భావాలు పలికించే పాత్ర అది. జాతీయ మానవ హక్కుల కమిషన్‌తో సంబంధమున్న వివేక్ అనే యువకుడిగా నేను కనిపిస్తా. నాలో కనిపించే చిన్న పిల్లాడిని పూర్తిగా పక్కనపెట్టి, నాకు సంబంధం లేని ఓ కొత్త రకమైన పాత్రలోకి వెళ్లి నటించా. దర్శకనిర్మాత రాజేశ్ జగన్నాథం అమెరికాలో సౌకర్యవంతమైన జీవితాన్ని వదిలిపెట్టి, ఓ తపనతో ఈ సినిమా చేశారని అన్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com